


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

9-4-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 09

సంచిక: 211

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఎక్కడ ఎన్నికలు జరిగినా
# తెలంగాణయే ఎటిఎం

### ఢిల్లీకి గులంగిరి చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

- కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు.

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని..

2లో

# ఎట్టకేలకు శాంతి!

### 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

- హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్
- కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి
- ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్
- ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి
- భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**వాషింగ్టన్,ప్రభాత సూర్య :**గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల

2లో

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర





## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై

2లో



7లో

## భవానీపూర్‌లో మమత నామినేషన్

### భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

### నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

**కోల్‌కతా, ప్రభాత సూర్య :** పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం

## కాళేశ్వరం మోటర్లను
# దెబ్బతీసే కుట్రలు

### సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?

### మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు.



## టిడిపి సమావేశాల నిర్వహణలో
# నిర్లక్ష్యం

### పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం

### పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం

### మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్

2లో



**అమరావతి, ప్రభాత సూర్య :**కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

### ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...

### అవసరమైన సహకారం మేం అందిస్తాం...

### సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో .రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో



## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

### వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన

### వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు.



2లో

## గిరిజన ప్రాంత సమస్యలపై మానవతా దృక్పథంతో పనిచేయండి

### మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు పెద్దపీట వేయాలి

### గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వం సంకల్పం

### ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయండి

### అధికారులకు దిశ నిర్దేశం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు



# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి అళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# ఎట్టకేలకు శాంతి!

(మొదటి పేజీ తరువాయి)

మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మీషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

# టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

## గిరిజన ప్రాంత సమస్యలపై మానవతా దృక్పథంతో పనిచేయండి

పెద్దపీట వేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం పేద గిరిజనులు నివసించే ప్రతి ప్రాంతానికి చేరుకునే త్రోవ, నివసించేందుకు గూడు , అడవుల్లో చీకట్లు తొలగించే విద్యుత్ సౌకర్యం, తాగునీటి కోసం బోర్లు వంటి ప్రాథమిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మౌలిక సదుపాయాలే గిరిజనుల జీవన ప్రమాణాల పెరుగుదలకు పునాది అని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు, అటవీ శాఖ అధికారులు, గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ, అమలు దశలో ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పర్చాలంటే శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, కేటాయించిన నిధులు లక్ష్యానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. నిధులు ఉన్నా పనులు జరగకపోవడం సహించబోమని హెచ్చరించారు.అటవీ భూములు, పోడు సాగు, ఫారెస్ట్ రైట్స్ చట్టం కింద హక్కుల పత్రాల జారీ విషయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,పభాత సూర్య :** యుద్దానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ

రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ పక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళు _న్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.





# అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఏప్రిల్ 8:- (ప్రభాత సూర్య): మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 211 మంది అంగన్వాడీ టీచర్లలో 194మందికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సిడిపిఓ రేఖల మమత సమక్షంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ 194 సెల్ ఫోన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఏ లక్ష్యంతో ప్రభుత్వం సెల్ ఫోన్లు అందిస్తున్నదో ఆ లక్ష్యం నెరవేర్చాలన్నారు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీడీపీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు లబ్ధిదారులైన గర్భిణీలు, బాలింతలు, 6నెలల నుండి 3సంవత్సరాల చిన్నారులు, 3 సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల వయసున్న పిల్లలు, కిషోర బాలికలకు సంబంధించిన ప్రతి డాటాను ఎన్హెచ్ టీఎస్ పోషణ ట్రాకర్ యాప్ లలో పొందపరచుట కొరకు సెల్ ఫోన్లు టీచర్లకు అందిస్తున్నారన్నారు. అనంతరం ప్రాజెక్ట్ పరిధిలో గల 211 అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ దుస్తులు అందజేశారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎనిమిది సెక్టార్ల సూపర్వైజర్లు బి.రాధిక, ఎం.నాగమణి, నజీమాబేగం మహమ్మద్, వాణి, హేమాదేవి, పద్మ, నిహారిక, మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధి టీచర్స్ అర్బన్ టీచర్స్, టీచర్స్ హెల్పర్స్ సీఐటీయు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంద పార్వతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ప్రమీల, ఎఐటీయుసి అధ్యక్షులు పద్మ పాల్గొన్నారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని టీచర్లకు సెల్ ఫోన్లు, పిల్లలకు యూనిఫామ్ అందించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఎస్. చంద్రకళ, సూపర్ వైజర్లు రాణి, రజితలున్నారు.



## మాడుగులపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 08)ప్రతినిధి :** మాడ్గులపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకార్యక్రమం నిర్వహించి జరిగింది లబ్ధిదారులైన ఇండ్ల వెంకటయ్య 1,24,000?,కట్ట వెంకటరెడ్డి 60,000?,తగుళ్ల శిరీష 32,500? అందించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు వెంకటయ్య మాట్లాడుతూ మా కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా కావడం సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ జేపీటీసీ పుల్లెంల సైదులు మాడ్గులపల్లి గ్రామ సర్పంచ్ అర్రూరి నరేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహ,కట్టా సిద్దార్థ్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ మాడ్గుల జానకిరామ్,సుధీర్ గణేష్ రెడ్డి యాదగిరి,చలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తాయి రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ , ఏప్రిల్ 8:-( ప్రభాత సూర్య) :** బత్తాయి రైతు పరస్పర సహాయక సహకార సంఘం, ప్రతిభ బయో టెక్ నల్గొండ జిల్లా వారి ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన బత్తాయి రైతుల అవగాహన సదస్సులోమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు సాగు చేయడంలో అమ్ముకోవడంలో ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమే ఎందుకంటే బత్తాయి రైతును కాబట్టి సమస్యలు కూడా తెలుసన్నారు. శాసనసభ్యుడుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విషయంలో ఎప్పుడూ ముందంజలో ఉంటానని మాటిస్తున్నానన్నారు. సమస్యల పరిష్కారం కోసం సంఘంగా ఈడీకి రావడం చాలా సంతోషమన్నారు.ఒక పంట పట్ల ప్రజలను ఏకం చేసి ఒక సంఘాన్ని నిర్మించడం బత్తాయి రైతులకు గర్వించదగ్గ విషయమన్నారు. బత్తాయి రైతుల అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బత్తాయి తోటల గురించి రాజశేఖర్ రెడ్డి నేర్పిన ఓఎన్బిఎ విధానాన్ని ఇంప్లిమెంటేషన్ చేస్తే తోటలు బాగుపడతాయని ఆశిద్దామన్నారు. అందుకుగాను బత్తాయి రైతుల అంతా ఏకమై సంఘ అభివృద్ధితో పాటు పంటను కూడా అభివృద్ధి చేసుకోవడం తక్షణ కర్తవ్యమన్నా రు.కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బత్తాయి రైతులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ ముందు టీవీఎఈఎ ఆధ్వర్యంలో

# ఆర్టీజన్ కార్మికుల ధర్నా

### మద్దతు తెలిపిన సిఐటియు, విద్యుత్ కార్మిక సంఘాలు



**మిర్యాలగూడ , ఏప్రిల్ 8:-( ప్రభాత సూర్య):** గత రెండు దశాబ్దాల నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా జీవితాలతో చెలగాటమాడు తుందని నిరసిస్తూ స్థానిక సబ్ స్టేషన్ ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు సీఐటీయు విద్యుత్ కార్మిక సంఘాలైన 2117 యూనియన్ టి ఆర్ యుఎస్కెవి, ఐఎన్టీయుసి 327 యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మల్లేష్ గౌతంరెడ్డిలు మాటా ్లడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 23,000 పైగా పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తున్నట్టుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఇప్పటివరకు కార్మికులను రెగ్యులర్ చేయలేదని వారు తెలిపారు 23,000 మందిలో ఇప్పటికీ కొంతమంది చనిపోగా మరికొందరు రిటైర్డ్ అయ్యారని మిగిలిన 18,000 మందికి ఇప్పటికీ రెగ్యులర్ కాకపోవడం విచారకరమన్నారు. వీరిలో అత్యధికులు ఐటిఐ చేసిన వారు అధిక విద్యార్హతలు కలిగిన వారు ఉన్నారని అలాంటి వారిని రెగ్యులర్ చేయకపోవడం విచా రకరమన్నారు. విద్యార్హతలున్న వారికి కన్వర్షన్ చేయలేదని, జీఓఎంఎస్ నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని బిల్ కలెక్టర్లకు ఇస్తున్న పీస్ రేట్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యుత్ సంస్థలోని వివిధ యూనియన్ల నాయకులు ఎన్.రాము, ఆదిరెడ్డి, సైదులు, రాజేశ్వర్, ఫసియుద్దీన్ సిఐటియు నాయకులు ఎం.రవినాయక్, సిపిఎం నాయకులు మంగారెడ్డి, సైదులు, ఆర్.పరశురాములు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా షేక్ బడే సాహెబ్ నియామకం



**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ లో దూదేకుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ కు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ నగర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి కి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కి డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి కాంగ్రెస్ నాయకులందరికీ కూడా వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.వారికి ఇచ్చిన నగర ప్రధాన కార్యదర్శి పదవికి శక్తి వంచన లేకుండా పనిచేసే రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని షేక్ బడే సాహెబ్ తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య ప్రతినిధి : ఎంపీడీఓ కార్యాలయంలో విజిలెన్స్ మెరుపు దాడులు



**ఇబ్రహీంపట్నం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం బుధవారం విజిలెన్స్ అధికారుల రాకతో ఒక్కసారిగా దద్దరిల్లింది. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ శిఖాగోయెల్ ఆదేశాల మేరకు అధికారులు ఇక్కడ మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు.ఉదయం కార్యాలయానికి చేరుకున్న బృందం తనిఖీలు చేపట్టింది. కంప్యూటర్లలోని డేటా, కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకుంటున్నారు. పథకాల అమలు, నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు పట్టికను విశ్లేషిస్తున్నారు. ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ ముగిసిన తర్వాతే వివరాలు వెల్లడిస్తాం అని విజిలెన్స్ బృందం స్పష్టం చేసింది.

**ఇటు కలెక్టర్ టూర్.. అటు విజిలెన్స్ దాడులు**

మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య హెల్త్ వీక్ కార్యక్రమం నేటి నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎలిమినేడు గ్రామంలో పర్యటిస్తున్నారు. ఓవైపు కలెక్టర్ కార్యక్రమం మరోవైపు విజిలెన్స్ సోదాలతో పంచాయతీ కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గ్రామాల్లో హెల్త్ ప్రోగ్రామ్లో ఉండాలా ? లేక విజిలెన్స్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ ఆఫీస్కు వెళ్లాలా? అని తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఎంపీడీఓ శిక్షణ పేరుతో నగరానికి పరిమితం కాగా, అటు మండల పంచాయతీ అధికారి గ్రామాల్లో పర్యటనలో ఉన్నారు. మండల కార్యాలయంలో కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే ఉండటం, కీలక సమయంలో విజిలెన్స్ దాడులు జరగడం ఇప్పుడు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఈ దాడులతో పక్కనే ఉన్న ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వణుకు మొదలైంది.



## ప్రజల్లోనే ఒక్కడిగా మీ ముందుకు సురేష్ నాయక్



**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోనీ 30 వ వార్డ్ ప్రజలకు మరింత దగ్గరవుతూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రజలతోనే నేను అంటూ అనే కార్యక్రమం ద్వారా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో గడప గడపకు వెళ్లాలని సురేష్ నాయక్ నిర్ణయించుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 30 వ వార్డులో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే వారి దగ్గరికి వెళ్లాల్సిందే. అందుకే ప్రతి గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తాం. వార్డ్ అభివృద్ధి కోసం ప్రజల అభిప్రాయాలు చాలా ముఖ్యం అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వార్డ్ లోని మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాల అమలు ఇతర సమస్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోనున్నారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తున్న ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

## ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదు – జిల్లా అధ్యక్షులు యార శ్రీను




**నల్గొండ ప్రభాత సూర్య :** ఆమ్ ఆద్మీ పార్టీ ఏకైక లక్ష్యం అవినీతిని అంతం చేసి కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్యం అందే విధంగా పోరాటం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యారా శ్రీను మాట్లాడుతూ అమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతిని అంతం చేయడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని అందుకు నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగాలు ఉన్నారు. జిల్లాలో ఆమ్ ఆఫ్ ది పార్టీ సభ్యత్యాలను పెద్ద ఎత్తున చేర్పించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షలు యూసుఫ్,జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవి, శ్రవణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జానారెడ్డి కుటుంబంపై అవాకులు చవాకులు పేలితే సాగర్ ప్రజలే బుద్ధి చెప్తారు పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య



**మాడుగులపల్లి ( ప్రభాత సూర్య) ఏప్రిల్ 08 ప్రతినిధి :** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ జానారెడ్డి కుటుంబం తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలోనూ, అటు చలకుర్తి నుంచి నేటి నాగార్జున సాగర్ నియోజకవర్గం వరకు జరిగిన అభివృద్ధిలో జానారెడ్డి కుటుంబానిది కీలక పాత్ర అని మల్లయ్య అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిన చరిత్ర వారిదని కొనియాడారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన జానారెడ్డి గారిపై అవాకులు చవాకులు పేలడం నోముల భగత్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. పదేళ్లలో మీరు చేసింది శూన్యం "మీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. అభివృద్ధి చేయలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నోముల భగత్ ఇప్పుడు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు" అని నిప్పులు చెరిగారు. భగత్ వైఖరిని సాగర్ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో వారే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో నిల్వనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం, స్థానిక సర్పంచ్ దశరథ నాయకులు సైదిరెడ్డి,భాస్కర్ రెడ్డి,శంకర్,వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీజన్ల సమ్మె




**తుర్కయంజాల్, ప్రభాత సూర్య:** న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఇబ్రహీంపట్నం డివిజన్ సభ్యులు తెలిపారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఆదిబట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధి మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆర్టిజన్స్ బైటాయించి నిరవధిక సమ్మెను కోనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించే వరకు రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలని,అన్ మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లు, బిల్ కలెక్టర్లు, పీస్ రేట్ వర్కర్లను ఆర్టిజన్లుగా కన్వర్షన్ చేయాలనే డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఎంత వరకైనా తీసుకోని వెళ్తామని వారు ప్రభుత్వాని హెచ్చరించారు. సమ్మెలో పాల్గోన్న ఉద్యోగులను ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడతున్నారని ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. తమకు పూర్తి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున్న ఉద్య మిస్తామని తెలిపారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో సుమారు 98 మంది ఆర్టీజన్లు ఉన్నారని అందరూ సమ్మెలో పాల్గోనట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ఆర్టీజన్లు తదితరులు పాల్గొన్నారు.


# ఆలేరు అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

## పాల్గొన్న వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు



**ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రభాత సూర్య):** ఆలేరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, భజనల మధ్య ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సక్రమంగా జరిగాయి. అలాగే కౌన్సిలర్లు మల్లెల సరితా శ్రీకాంత్, యాట శివ, కోమల్ల మౌనిక హరీష్, బోట్ల సంపత్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా దంపతులకు నూతన వస్త్రాల బహుకరించిన కౌన్సిలర్ సరిత శ్రీకాంత్



**ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో జంగిటి శ్రీధర్-మహాలక్ష్మి దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంగడి ఆంజనేయులు, 10వ వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ ఆ దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు గృహ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు గృహ కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్, కోఆపరేటివ్ డైరెక్టర్ కట్టేగుమ్ముల సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు వానరసి మరియమ్మ మార్క్, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, జెట్ట నీరజ సిద్దులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

**ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి**

హైదరాబాద్,ఏప్రిల్8: ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళుతున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు.

# ఎన్నికల సంఘంతో టిఎంసి సమావేశం

**రసాభాసగా ముగిసిన భేటీ**

**కోల్‌కతా,ఏప్రిల్8:** బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం-ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశంలో రసాభాస నెలకొంది. ఏడు నిమిషాల పాటు జరిగిన సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను తాము ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల అధికారులకు భాజపాతో సంబంధాలున్న నిర్దిష్ట ఉదంతాలను ఆయన ముందు లేవనెత్తామన్నారు. దీంతో ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమావేశం నుంచి బయటకు వెళ్లిపొమ్మన్నారని ఆరోపించారు.



# లస్సీ, బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఆలేటి అనిల్

**ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రభాత సూర్య):** ఆలేరు పట్టణంలో ఎండలో శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ లస్సీ, బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా పట్టణంలోని ప్రధాన రహదారులను శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి అనిల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తీవ్ర ఎండల్లోనూ పట్టణ పరిశుభ్రత కోసం కష్టపడుతున్నారని, వారి శ్రమ అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ పాలకవర్గం స్విపింగ్ మిషన్ కొనుగోలు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు తీసుకున్న ఈ నిర్ణయం పట్టణ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. త్వరితగతిన స్విపింగ్ మిషన్ అందుబాటులోకి తీసుకురావాలని కార్మికుల తరఫున కోరారు.

# బసంతాపురంలో ఐకెపి సెంటర్ మంజూరు

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు




**ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రభాత సూర్య):** బసంతాపురం గ్రామంలో నూతనంగా ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయించడంపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తమ పండించిన ధాన్యాన్ని ఇతర గ్రామాలకు తరలించి అమ్ముకోవాల్సి వచ్చేదని చెప్పారు. దీనివల్ల రవాణా సమస్యలు, అదనపు ఖర్చులు, సమయ నష్టం వంటి ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. అలాగే కొంతమంది ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సి రావడంతో రైతులు మోసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోనే ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయించారని తెలిపారు. గ్రామంలో ఐకెపి సెంటర్ ఏర్పాటుతో రైతులకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతుందని, ఇకపై తమ పంటను సమీపంలోనే విక్రయించే సౌకర్యం కలగడంతో ఇబ్బందులు తీరనున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చౌరస్తా నూతన కమిటీ ఎన్నుకోవాలి

## గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు





**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 08(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో నారాయణపురం గ్రామస్తుల సహకారంతో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పున:ప్రారంభమై అయి 10 సంవత్సరాలు అయ్యింది గత పది సంవత్సరాల నుండి దేవాలయ కమిటీలో నూతన సభ్యత్వాలు తీసుకోలేదు మరియు 10 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షులుగా ఉన్నారు. కావున గ్రామంలోని ప్రతి కులానికి, యువకులకు కమిటీలో నూతన సభ్యత్వాలు ఇచ్చి నూతన కమిటీని ఎన్నుకోవాలని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్, వార్డు నెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావాత్ రఘునాయక్, బలుగూరి శివ సాగర్, కట్ల వనజ భాస్కర్ చారి, సింగం బిక్షపతి, చింతల శైలజ, సత్యనారాయణ,చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ, నీళ్ళ అనిత శంకర్ కు. వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు గునిగంటి రాజు గౌడ్, ఉప్పల వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ చిలువేరు సుజాత వెంకటేష్, ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# టీపిఎల్ ప్రీమియర్ లీగ్

## టీం ఎఎన్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని భువనగిరి మాజీ ఎంపీ బుర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53, 56 డివిజన్‌కి సంబంధించి మన్నెగూడలోని శివాజీ క్రికెట్ గ్రౌండ్‌లో ఎఎన్ఆర్ టీం ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుండి 12వ తేది వరకు జరగనున్న టిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు,భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (రూరల్) జిల్లా నాయకులు నారాయణ యాదవ్,దేవేందర్ తదితర నాయకులు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన ఆరోగ్యకరమైన పోటీ స్పూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఖేలో ఇండియా ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తుండడంతో క్రీడా రంగంలో భారత్ ఎన్నో అద్భుతాలు సృష్టిస్తుందని అన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహ రెడ్డి ని ఎ ఎన్ ఆర్ టీం సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్న గొప్ప ఆలోచనతో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహ రెడ్డిని అభినందిస్తున్నానని,యువతను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఆయన రాబోయే రోజుల్లో గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త రాంరెడ్డి,కరాడి అనిల్ కుమార్,బచ్చిగల్ల రమేష్, తుళ్ళ నరసింహా గౌడ్,కొండ్రు పురుషోత్తం,కందాల బల్ దేవ్ రెడ్డి, దార వెంకటేష్,గుండ కృష్ణ, విశాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పన్నీరు నర్సింహులు కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన బిర్లా ఫౌండేషన్..

**ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన పన్నీరు నర్సింహులు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతిని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని మురళి, ఉపాధ్యక్షులు గాజరాజుల బుచ్చి రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజరాజుల ఉపేందర్, లగ్గాని నర్సింహులు ,తండ నరసింహులు, గాజుల ముత్తయ్య ,కాల బల్తరాజు, 6 వార్డ్ అందే నర్సింగ్ రావు, గాజరాజు లక్ష్మీనారాయణ, అంది నరేష్, బండి భాస్కర్ ,బత్యం బిక్షపతి, పన్నీరు ప్రభాకర్, . ఆలేరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా కన్వీనర్ అందె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న సట్టు శరత్ చంద్ర

రాజాపేట, ఏప్రిల్ 08(ప్రభాత సూర్య ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చక్కటి విధులు నిర్వహిస్తున్న రాజాపేటకు చెందిన సట్టు శరత్ చంద్రను యాదాద్రి భువనగిరి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ప్రకటించారు. జిల్లా వైద్యాధికారి మనోహర్ ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,జిల్లా వైద్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు.....

**ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం దక్షిణ కాశి కొలనుపాక కోమట్ల మఠం వాసవి కన్యకా పరమేశ్వరి సైత నగరేశ్వర స్వామి ఆలయంలో ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి రమేష్ గుప్తా చేతులమీదుగా డాక్టర్ వంగపల్లి అంజయ్య, ప్రముఖులను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో కోమట్ల మఠంలో నగజే నగేష్ నగరేశ్వర స్వామి సహిత కన్యకా పరమేశ్వరి విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఆర్యవైశ్యులు అందరూ కలిసి నిత్య పూజా విధానాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి రవీందర్ గుప్తా, దిడిగం వీరయ్య గుప్తా, నంగునూరు కృష్ణమూర్తి గుప్తా, మిరియాల ఉమేష్ గుప్తా, కాశెట్టి శ్రవణ్ కుమార్ గుప్తా, దిడిగం అంజయ్య గుప్తా, కస్తూరి అంజయ్య గుప్తా, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ భట్కేశ్వర్ దత్,కామ్రేడ్ భగత్ సింగ్ పార్లమెంటు అసెంబ్లీలో పొగ బాంబుల నిరసన ..




ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాత సూర్య: గడ్డం నాగరాజు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాట ప్రతిజ్ఞ బ్రిటీష్ పాలకులు తెచ్చిన ట్రేడ్ డిస్ప్యూట్స్ బిల్లు వల్ల కార్మిక వర్గానికి నష్టకరమని భావించి పెద్ద ఎత్తున రిబ్లికన్ సోషలిస్టు ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులను సంఘటిత పరిచి పోరాటాలను నిర్వహించిందని కానీ,బ్రిటీష్ వాడు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా చెవులుండీ వినకుండా, కళ్లుండీ చూడకుండా మొండిగా వ్యహరించడంతో 1919 లో కామ్రేడ్స్ భత్కేశ్వర్ దత్, భగత్ సింగ్ లు చెవిటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా పార్లమెంట్ అసెంబ్లీ లో ప్రాణ హాని తలపెట్టని పొగ బాంబులను విసిరి నిరసన తెలిపారని,ఆ ఘటన ఆనాడు కార్మిక వర్గానికి,దేశ ప్రజలకు వర్గ చైతన్యాన్ని నింపిందని దాంతో దేశంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం తెచ్చిన ట్రేడ్ డిస్ప్యూట్స్ బిల్లు లాగానే నేడు బీ జే పీ మోడీ ప్రభుత్వం 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తెచ్చి అమలుకు పూనుకున్నదని కార్మికులకు తీరని అన్యాయానికి ఒడిగడుతుందని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు విమర్శించారు. ఆలేరు లో ఏప్రిల్ 8,1919 లో భత్కేశ్వర్ దత్,భగత్ సింగ్ లు పార్లమెంట్ అసెంబ్లీ హాల్ లో పొగ బాంబులు వేసి నిరసన తెలిపిన ఏప్రిల్ 8 ని 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడతామని ప్రతిజ్ఞ దినం పాటించి బీ జే పీ మోడీ ప్రభుత్వంపై నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, కేమిడి ఉప్పలయ్య,బేజాడి కుమార్, మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య,గడ్డం మంకయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, వంగాల నర్సింహారెడ్డి, వంగాల నర్సింహారెడ్డి,సుంచు రాములు,ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేసిన బిజెపి పట్టణ ,మండల పార్టీ అధ్యక్షుడు....

**ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో బీజేపీ కార్యకర్త పన్నీరు నర్సింహులు అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులు కుటుంబానికి బీజేపీ పార్టీ ఆలేరు పట్టణ మరియు మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్,నంద గంగేష్ ఆదేశానుసారం మండల జనరల్ సెక్రెటరీ శేషత్వము అమరేందర్ మరియు మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గజరాజుల శంకర్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు బండి రాములు, మండల ఉపాధ్యక్షుడు సూదగాని సురేష్ , దీజేవీ నాయకులు చంద్రగిరి మహేష్, కొరికొప్పుల మనోహర్, గజరాజుల శివ ,కొత్త శేఖర్, అందే కరుణాకర్ ,వెంకటేష్, అందె, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బైరి విశ్వనాథం గౌడ్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు.....



**ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం దక్షిణ కాశి కొలనుపాక కోమట్ల మఠం వాసవి కన్యకా పరమేశ్వరి సైత నగరేశ్వర స్వామి ఆలయంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి. విశ్వనాథం గౌడ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి రమేష్ గుప్తా చేతులమీ మీదుగా బైరి విశ్వనాథం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, బజ్జూరి రవీందర్ గుప్తా, దిడిగం వీరయ్య గుప్తా, నంగునూరు కృష్ణమూర్తి గుప్తా, మిరియాల ఉమేష్ గుప్తా, కాశెట్టి శ్రవణ్ కుమార్ గుప్తా, దిడిగం అంజయ్య గుప్తా, కస్తూరి అంజయ్య గుప్తా, దిడిగం సంతోష్ గుప్తా,ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలి

### గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

### సానుకూలంగా స్పందించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 08)ప్రతినిధి :** జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని ఈరోజు గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని అగ్రకులాల వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం పైగా మున్సిపల్ కౌన్సిలర్లను మరియు చైర్మన్ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తెలిపారు. త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్,ఏకుల లక్ష్మి అమృతం,కుర్మటి రాకేష్‌కిన్నెర ప్రభు,నక్క శ్రీశైలం యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏదులాపురం 13వ వార్డుల్లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ మహాలక్ష్మి వెంచర్ ప్రాంతంలో కరెంటు లో వోల్టేజ్ సమస్యతో ప్రజల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 13 వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు సహకారంతో యుద్ధ పాదప్రతికన కరెంటు డిపార్ట్మెంట్ తో మాట్లాడి సమస్యను పరిష్కార మార్గం చూపారు. ఈ సందర్భంగా 13 వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరావు తంబూరు దయాకర్ రెడ్డికి మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ- వెంకటనారాయణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ సుశీలమ్మ తనయుడు వెంకట్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీరుద్దీన్ హనుమంతరావు కృష్ణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జయ శ్రీనివాస్‌కి దళిత రత్న అవార్డు ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జయ శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా దళిత రత్న అవార్డు ను తేదీ 08-04-2026 ఉదయం మంత్రి నివాసం లో అడ్లూరి లక్ష్మణ్ , మరియు ఎస్ సి ఆర్ పి ఎస్ అధ్యక్షులు సుదర్శన్ బాబు , ఉప అధ్యక్షులు రుద్రారం శంకర్ ల చేతులమిదిగా అవార్డును జయశ్రీనివాస్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హాఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** ఎన్ ఎం జి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హాఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మియాపూర్ లోని అయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కేక్ కట్ చేసి, శాలువాల తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ స్వార్థం లేకుండా ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి ఎంపి వైద్యుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్ , జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరికృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్,విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్ , సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్, జెల్ల విజయ్ కుమార్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాల పై కేసు నమోదు

**మర్రిగూడ ఏప్రిల్ 8 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్ నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న వాహనాల పై మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి కేసు నమోదు చేశారు ఎస్సై వివరాలు ప్రకారం ప్రాజెక్టు ప్రాంతంలో పెట్రోల్ నిర్వహిస్తున్న సమయంలో మూడు ట్రాక్టర్లు ఒక, జెసిబి మట్టి తరలిస్తుండగా వాహనాల యజమానులపై కేసు నమోదు చేసి వాహనాలను స్టేషన్ కు తరలించారు ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 08 (ప్రభాత సూర్య) ::** కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ పరిధిలోగల రెండు పడకల సముదాయంలో నెలకొన్న స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు సందుల వేణు మూడు సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే కి తెలిపారు. ఈ సమస్యలలో ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే టెర్రస్ పైన నుండి దాదాపు ఆరో ఫ్లోర్ వరకు నీరు కారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు. ఎస్ టి పి ప్లాంట్లకు నెలకు దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ఈ భారం మొత్తం స్థానిక ప్రజల మీద పడుతుందని ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. 7 బ్లాక్ లలో కలిపి మంజీరా వాటర్ కు సంబంధించి సపరేటు సంపు ఏర్పాటు చేయాలని కోరారు. వేసవికాలంలో ప్రజలకు నీరు అందడం లేదని, అదనంగా బోర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. వేసవికాలం ని దృష్టిలో పెట్టుకొని మొదట బోర్లు ఏపించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి సంబంధించిన స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులను ఊరికే వదిలిపెట్టబోనని, కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని మీకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సముదాయంలో అంగన్వాడి బడి, మహిళా భవన్, సీనియర్ సిటిజన్స్ భవన్, బస్తీ దవఖాన ఒక్కొక్కటిగా దశలవరిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. డబల్ బెడ్ రూమ్ సముదాయం చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ వైస్ ప్రెసిడెంట్ వి దుర్గా, బ్రహ్మానాయుడు, జనరల్ సెక్రటరీ వి మంజుల, మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ షఫి, క్యాషియర్ ఖాజాబీ, ఖయ్యూం, చీఫ్ అడ్వైజర్ షేక్ ఫర్జానా, షేక్ సాజిద్ చావుష్, అస్తమా సుల్తానా, ఎండి రెహమాన్, డబుల్ బెడ్ రూమ్ సముదాయం కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తప్పవు

**ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి**



**పెబ్బేరు ఏప్రిల్ 08 ప్రభాత సూర్య :** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, డంపింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామ సమీపంలో ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో, పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక ట్రాక్టర్ల అనుమతులను, డ్రైవింగ్ లైసెన్స్ లను, పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయడం చట్టవిరుద్ధం ఇటువంటి చర్యలను పోలీసులు సహించరని, ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఇసుకను గమ్యానికి చేరవేయాలని, ప్రజల ప్రాణ భద్రత మా ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు చట్టాలను గౌరవిస్తూ, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నవారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి, విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతరులెవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన ప్రజలు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# పెబ్బేరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.. జిల్లా కలెక్టర్ అదర్స్ సురభి**





**పెబ్బేరు ఏప్రిల్ 08 ప్రభాత సూర్య :** రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. పెబ్బేరు చుట్టూ పక్కల పరిధిలో మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సంప్రదించి పెబ్బేరులో మొదటిసారి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు రూ. 2400 మంచి మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు. మున్సిపల్ కౌన్సిలర్లు తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి . ప్రజాప్రతినిధులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు...

**పాల్గొన్న ముఖ్య అతిథులు నాయకులు...**

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ గుట్టల బేగంపేట్ లో గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓరుగంటి రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో నాయకులు స్నేహితులు బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## జీతాలు లేక పంచాయతీ కార్మికుల పస్తులు

**మర్రిగూడ ఏప్రిల్ 8 ప్రభాత సూర్య :** పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. మర్రిగూడ జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, వేతనాలు రాక కుటుంబాలు పాస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి అనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలి పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ఎమ్మెల్సీ

**మర్రిగూడ ఏప్రిల్ 8 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో శివన్న గూడెం తదితర గ్రామాలలో నిర్వహించిన సిపిఐ ఇంటింటి సర్వే కార్యక్రమం కి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని పేర్కొన్నాడు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

## పద్మావతి కాలనీ అభివృద్ధికి కృషి

**తుర్కయంజాల్, ప్రభాత సూర్య:** బడంగ్‌పేట సర్కిల్ పరిధి బాలాపూర్ పద్మావతి కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ అధ్యక్షుడిగా హైకోర్టు అడ్వకేట్ పి.రాజేందర్, ఉపాధ్యక్షుడిగా చెన్నారెడ్డి, జనరల్ సెక్రటరీగా బొడ్డు విశాల్, జాయింట్ సెక్రటరీగా కరుణాకర్, ట్రెజరర్‌గా సాయికుమార్, మహిళా రిప్రజెంటేటివ్స్‌గా స్రవంతి, పూజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నీమ్‌చంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సాయంతో కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు.

## భవానీపూర్‌లో మమత నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)



భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది,

పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## అమెజాన్‌లో భారీగా ఉద్యోగుల తొలగింపు

### ప్రచారాన్ని ఖండించిన అమెజాన్ సంస్థ

న్యూఢిల్లీ,ఏప్రిల్8: ముచ్చటగా మూడో సారి భారీగా ఉద్యోగాల కోతకు ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందంటూ ఆన్ ఫోరమ్స్, టెక్ పోర్టల్స్ వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రెండు దశల్లో భారీగా ఉద్యోగులను కొలువుల నుంచి ఈ సంస్థ తొలగించింది. తాజాగా ఈ ఏడాది మే మాసంలో మళ్లీ భారీగా ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తుందంటూ ప్రచారం జరుగుతుంది. దీంతో ఆ సంస్థ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ తాజాగా స్పందించింది. ఈ ప్రచారాన్ని అమెజాన్ ఖండించింది. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని ప్రకటించింది. చైనాకు చెందిన టెక్ పోర్టల్ లీ ఫెంగ్ నెట్‌వర్క్ సైతం ఈ వార్తను ప్రచురించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్, మానవ వనరుల విభాగంలోని ఉద్యోగులపై ఈ ప్రభావం ఉండవచ్చని చైనా టెక్ పోర్టల్ వివరించింది. అలాగే ఎల్5 నుంచి ఎల్7 ఉద్యోగ స్థాయిల్లోని మేనేజర్లు, వైట్ కాలర్ ఉద్యోగులపై కూడా ఈ ప్రభావం ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతుంది. కానీ గిడ్డంగి, లాజిస్టిక్స్ సిబ్బందిపై ఈ ప్రభావం ఉండదని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ కార్పొరేట్ కంపెనీ ఇప్పటికే 2025 అక్టోబర్‌లో 14 వేల మంది, 2026 జనవరిలో 16 వేల మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. ఈ సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం కోసం సీఈవో ఆండీ జస్సీ నేతృత్వంతో ఈ ఉద్యోగుల తొలగింపు పక్రియను చేపట్టింది. మరోవైపు ఐఏ, మౌలిక సదుపాయాలలో అమెజాన్ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతుంది.






### ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో

# విజిలెన్స్ అధికారుల తనిఖీ

**కంప్యూటర్ డేటా, కీలక ఫైళ్ల స్వాధీనం -- నిధుల వినియోగంపై దర్యాప్తు**

**కలెక్టర్ టూర్‌తో గందరగోళం -- సిబ్బందిలో అయోమయం**

**బయోమెట్రిక్ హాజరు పట్టికపై ప్రత్యేక దృష్టి.. విచారణ పూర్తయ్యాకే పూర్తి వివరాలు వెల్లడి**

**ప్రభాత సూర్య, ఇబ్రహీంపట్నం ప్రతినిధి, ఏప్రిల్ 8 :** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయం బుధవారం విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఉదయం కార్యాలయానికి చేరుకుని విస్తృత తనిఖీలు చేపట్టింది. కార్యాలయంలోని కంప్యూటర్లలో ఉన్న డేటా, కీలక ఫైళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పథకాల అమలు, ప్రభుత్వ నిధుల వినియోగంపై రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు వివరాలను కూడా పరిశీలించి అనుమానాస్పద అంశాలపై దృష్టి సారించారు. ఈ సమయంలో ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కింది స్థాయి సిబ్బందిని ప్రశ్నించారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ వీక్ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎలిమినేడు గ్రామంలో పర్యటిస్తున్నారు. ఒకవైపు కలెక్టర్ పర్యటన, మరోవైపు విజిలెన్స్ దాడులతో పంచాయతీ కార్యదర్శులు




గందరగోళానికి గురవుతున్నారు. గ్రామాల్లో నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొనాలా లేదా విజిలెన్స్ ఆదేశాల మేరకు మండల కార్యాలయానికి హాజరుకావాలా అన్న సందిగ్ధంలో సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం ఎంపీడీఓ శిక్షణ నిమిత్తం నగరంలో ఉండగా, మండల పంచాయతీ అధికారి గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కార్యాలయంలో కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే ఉండటంతో కీలక సమయంలో జరిగిన ఈ దాడులు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. సమీప ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఈ పరిణామాలు చర్చకు దారితీశాయి.

---

# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో



పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్దంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# చమురు, గ్యాస్ కాదు.. ఈసారి కండోమ్‌ల వంతు!




## ఇండిగో ఫ్యూయల్ చార్జీ పెంపు


న్యూఢిల్లీ, ఏప్రిల్ : విమానయాన దిగ్గజం ఇండిగో.. దేశీయ, అంతర్జాతీయ విమాన టికెట్లపై రూ.275 నుంచి రూ.10 వేల వరకు ఫ్యూయల్ చార్జీని వసూలు చేస్తున్నట్టు ప్రకటించింది. విమాన ఇంధనం ధరలు భగ్గుమనడంతో గతంలో విధించిన ఫ్యూయల్ చార్జీని మరింత పెంచినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ పెంపు ఈ నెల 2 నుంచి అమల్లోకి రానున్నాయని పేర్కొంది. ఏటీఎఫ్ ధరలు పెంచిన రోజే ఇండిగో ఫ్యూయల్ చార్జీలను సవరించడం విశేషం. గత నెల 14న ఇండిగో..రూ.425 నుంచి రూ.2,300 వరకు ఫ్యూయల్ చార్జీని విధిస్తున్నట్టు ప్రకటించింది.

## బంగారం, వెండి ధరలు ప్రియం



న్యూఢిల్లీ: బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొనడంతో దేశీయంగా ధరలు ఎగువముఖం పడుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.3,500 లేదా 2.3 శాతం అందుకొని రూ.1.55 లక్షలకు చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.9 వేలు లేదా 3.8 శాతం అందుకొని రూ.2.46 లక్షలకు చేరుకున్నది. సోమవారం ఈ ధర రూ.2.37 లక్షలుగా ఉన్నది.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం, వెండి ధరలు భారీగా పుంజుకున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. మరోవైపు, బ్యారెల్ చమురు ధర 100 డాలర్ల దిగువకు పడిపోవడం కూడా పెట్టుబడిదారులు అతి విలువైన లోహాల వైపు దృష్టిసారించారని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారం తులం ధర రూ.57,350 లేదా 61 శాతం ఎగబాకింది. ఏప్రిల్ 1, 2025లో ధర రూ.94,150గా ఉన్నది. అలాగే వెండి రూ.1,34,500 ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 76.51 డాలర్లు లేదా 2 శాతం ఎగబాకి 4,743.89 డాలర్లకు చేరుకోగా, వెండి 75.04 డాలర్లుగా ఉన్నది.

## దేశమంతటా యూపీఐ సేవలకు తీవ్ర అంతరాయం..




ఇబ్బందులు ఎదుర్కొన్న యూజర్స్ దేశంలో డిజిటల్ చెల్లింపు ( సేవలకు బుధవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు ట్రాన్సెక్షన్‌లు సరిగా జరుగక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల్లో సమస్య ఎక్కువగా కనిపించింది. దేశమంతటా యూపీఐ సేవలకు తీవ్ర అంతరాయం.. ఇబ్బందులు ఎదుర్కొన్న యూజర్స్ దేశంలో డిజిటల్ చెల్లింపు సేవలకు బుధవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు ట్రాన్సెక్షన్‌లు సరిగా జరుగక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల్లో సమస్య ఎక్కువగా కనిపించింది. ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ (ఱశీషఱ ఱవ్వవ్షిశీతీ) ప్రకారం.. ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క ఎస్‌బీఐ ఖాతాదారుల నుంచే 500కు పైగా ఔటేజ్ రిపోర్టులు రాగా.. యూకో బ్యాంకుకు సంబంధించి దాదాపు 40 ఫిర్యాదులు నమోదయ్యాయి. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, జైపూర్, పుణె వంటి ప్రధాన నగరాలతోపాటు కోల్‌కతా, గువాహటి, చెన్నై నుంచి కూడా వినియోగదారులు లావాదేవీలు విఫలమయ్యాయని ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమస్యపై చాలామంది ఎక్స్ వేదికగా తమ అసహనాన్ని వ్యక్తంచేశారు. కొందరి లావాదేవీలు మధ్యలోనే ఆగిపోగా, మరికొందరి యూపీఐ యాప్‌లు పూర్తిగా లోడ్ కాలేదు.అయితే ఈ అంతరాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన నిర్వహణ పనుల సమయాన్ని ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పొడిగించినట్లు తెలిపింది. ఈ సమయంలో యూపీఐ, ఐఎంపీఎస్, యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవల్లో అంతరాయం కలుగవచ్చని పేర్కొన్నది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు యూపీఐ లైట్, ఈ-రూపీ (సీబీడీసీ) యాప్, ఏటీఎం సేవలను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించింది.



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ పరిణామాలు కేవలం పెట్రోల్ ధరలనో, స్టాక్ మార్కెట్లనో ప్రభావితం చేస్తాయని భావిస్తే పొరపాటే. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నడుస్తున్న భీకర పోరు ఇప్పుడు సామాన్యుడి వ్యక్తిగత జీవితంపై, ముఖ్యంగా దేశంలోని కండోమ్ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారతీయ రబ్బరు పరిశ్రమ వర్గాల తాజా సమాచారం ప్రకారం, కండోమ్‌ల తయారీ వ్యయం గణనీయంగా పెరగడమే కాకుండా సరఫరా గొలుసు పూర్తిగా అస్తవ్యస్తమైంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద కండోమ్ తయారీదారులలో ఒకటి. అయితే, ఈ ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా ఇప్పుడు యుద్ధం కారణంగా సంక్షోభంలో పడింది. కండోమ్ తయారీలో వాడే సింథటిక్ రబ్బరు, ఇతర పెట్రోకెమికల్ అనుబంధ పదార్థాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

**ఎందుకు ఈ అంతరాయం?**

కండోమ్‌ల తయారీలో వాడే పాలిమర్లు, సింథటిక్ రబ్బరు, లూబ్రికెంట్లు ముడి చమురు ఉప ఉత్పత్తులు. యుద్ధం కారణంగా క్రూడాయిల్ ధర పెరగడంతో వీటి తయారీ వ్యయం 30% నుంచి 40% వరకు పెరిగింది. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా భారత్‌కు వచ్చే రసాయనాలు, గ్యాస్ సరఫరా నిలిచిపోవడం లేదా ఆలస్యం కావడం వల్ల ఉత్పత్తి కేంద్రాల్లో ముడి పదార్థాల కొరత ఏర్పడింది. ఎర్ర సముద్రం ప్రాంతంలో అస్థిరత వల్ల నౌకలు ప్రత్యామ్నాయ మార్గాల్లో రావాల్సి వస్తోంది. దీనివల్ల ఫ్రైట్ ఛార్జీలు పెరగడంతోపాటు డెలివరీ సమయం 20 రోజుల నుంచి 40 రోజులకు పెరిగింది.

**ఎవరు ప్రభావితమవుతున్నారు?**

దేశంలోని దిగ్గజ కండోమ్ తయారీ సంస్థలు పెరిగిన ఖర్చులను భరించలేక ఇప్పటికే తమ ఉత్పత్తుల ధరలను 10% నుంచి 20% వరకు పెంచే యోచనలో ఉన్నాయి. భారత్ నుంచి ఆఫ్రికా, ఐరోపా దేశాలకు జరిగే కండోమ్ ఎగుమతులు మందగించాయి. ఇది దేశీయ విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం చూపుతుంది. ఉచితంగా పంపిణీ చేసే గర్భనిరోధక సాధనాల కోసం ప్రభుత్వం వెచ్చించే బడ్జెట్ భారం పెరగనుంది.

**ఎక్కడ ప్రభావం ఎక్కువగా ఉంది?**

భారతదేశంలో రబ్బరు ఆధారిత పరిశ్రమలు ఎక్కువగా ఉన్న కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోని తయారీ యూనిట్లు ఈ ముడి పదార్థాల కొరతను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా సింథటిక్ రబ్బరు కోసం మనం సుమారు 48% దిగుమతులపైనే ఆధారపడుతున్నాం.

**ఎంత మేర నష్టం?**

గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత యుద్ధ పరిస్థితుల వల్ల రబ్బరు రసాయనాల దిగుమతి వ్యయం భారీగా పెరిగింది. పరిశ్రమ వర్గాల లెక్కల ప్రకారం, పెరిగిన లాజిస్టిక్స్, ఇన్సూరెన్స్ ప్రీమియంల వల్ల ఒక్కో కంటైనర్ రవాణా ఖర్చు రెట్టింపు అయ్యింది.

**ముందున్న సవాళ్లు**

యుద్ధం మరికొంత కాలం కొనసాగితే కేవలం కండోమ్‌లే కాకుండా గ్లౌజులు, క్యాథెటర్లు వంటి వైద్య పరికరాల ధరలు కూడా సామాన్యుడికి భారంగా మారనున్నాయి. గ్లోబల్ సప్లై చైన్ ఎంతటి సున్నితమైనదో ఈ పరిస్థితి అర్థం చేస్తోంది. ఇంధన భద్రతతో పాటు రసాయన ముడి పదార్థాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## ఎయిర్‌టెల్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు

భారతీ ఎయిర్‌టెల్ తన డేటా సెంటర్ విభాగమైన 'నెక్స్ట్రా' (చీఞ్తీఖ)లో భారీ పెట్టుబడులను ఆకర్షించింది. ఆల్ఫా వేవ్ గ్లోబల్, కార్లైల్, యాంకోరేజ్ క్యాపిటల్ వంటి అంతర్జాతీయ సంస్థలు కలిసి సుమారు 1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8,300 కోట్లు) నిధులను సమకూర్చనున్నాయి. ఈ పెట్టుబడిలో భారతీ ఎయిర్‌టెల్ కూడా పాలుపంచుకోనుంది. ఈ నిధుల సేకరణ అనంతరం నెక్స్ట్రా సంస్థ విలువ సుమారు 3.1 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ ఒప్పందంలో భాగంగా ఆల్ఫా వేవ్ గ్లోబల్ 435 మిలియన్ డాలర్లు, కార్లైల్ 240 మిలియన్ డాలర్లు, యాంకోరేజ్ క్యాపిటల్ 35 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనున్నాయి. మిగిలిన మొత్తాన్ని ఎయిర్‌టెల్ సంస్థే సమకూర్చనుంది. ఈ పెట్టుబడుల తర్వాత కూడా నెక్స్ట్రాలో మెజారిటీ వాటా ఎయిర్‌టెల్ వద్దే ఉంటుంది. కృత్రిమ మేధఆధారిత డేటా సెంటర్ల విస్తరణే లక్ష్యంగా ఈ నిధులను వినియోగించనున్నారు.ప్రస్తుతం నెక్స్ట్రా సంస్థకు దేశవ్యాప్తంగా 300 మెగావాట్ల సామర్థ్యం ఉండగా, రానున్న కొన్నేళ్లలో దీన్ని 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో శరవేగంగా పెరుగుతున్న క్లౌడ్ సేవలు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, హైపర్‌స్కేలర్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి ఈ విస్తరణ దోహదపడనుంది.

## రిస్క్‌లో ఐఫోన్ ఉత్పత్తి..



రిస్క్‌లో ఐఫోన్ ఉత్పత్తి.. ఇరాన్ యుద్ధంతో భారత్ స్మార్ట్‌ఫోన్ల ఎగుమతికి ఆటంకం గడిచిన కొన్నేండ్ల నుంచి స్మార్ట్‌ఫోన్ తయారీలో చిరునామాగా ఎదుగాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ)వంటి వాటినీ ఆయా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

**25 శాతం తగ్గొచ్చన్న అంచనాలు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 : గడిచిన కొన్నేండ్ల నుంచి స్మార్ట్‌ఫోన్ తయారీలో చిరునామాగా ఎదుగాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ)వంటి వాటినీ ఆయా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. అయితే ప్రస్తుత గల్ఫ్ సంక్షోభం.. భారత్ ఆశల్ని ఆవిరి చేసేలా ఉన్నదని నికీ ఏషియా నివేదిక ఒకటి హెచ్చరిస్తున్నదిప్పుడు.

**దేశీయ ఎగుమతులకు దెబ్బ**

అమెరికా-చైనా మధ్య వాణిజ్య వైరం.. ట్రంప్ పరస్పర సుంకాలు, తదనంతర పరిణామాలతో పెరుగుతున్నది. ఈ నేపథ్యంలోనే అనేక విదేశీ సంస్థలకు తయారీ కేంద్రంగా భారత్ కనిపిస్తున్నది. ఇందుకు తగ్గట్టే ఆయా కంపెనీలను ఆకర్షించేందుకు వివిధ ప్రోత్సాహకాలను కేంద్రం అందిస్తున్నది. ఈ క్రమంలోనే గత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో దాదాపు 11 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్లు భారత్ నుంచి ఎగుమతి అయ్యాయి. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోల్చితే 55 శాతం ఎక్కువ. అయితే అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం.. ఆ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ వాణిజ్యాన్ని ప్రమాదంలో పడేసింది. ఇప్పటికే ఆయా దేశాలకు ఎగుమతు లు తగ్గిపోగా.. రాబోయే రోజుల్లో మరింత తగ్గుతాయన్న అంచనాలు నెలకొన్నాయి. దీంతో భారత్ నుంచి 22-25 శాతం స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు వచ్చే వారాల్లో పడిపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అమ్ముడవుతున్న యాపి ల్ ఐఫోన్లలో సుమారు 25 శాతం భారత్‌లో తయారైనవేనని బ్లూంబర్గ్ రిపోర్ట్ చెప్తున్నది. గతంతో పోల్చితే 53 శాతం పెరుగుదల కనిపిస్తున్నది.

## డాలర్=రూ.100.. గల్ఫ్ ఉద్రిక్తతలు కొనసాగితే ఖాయం

రూపాయి విలువపై అంచనాలు

ముంబై, ఏప్రిల్ 1 : డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రోజురోజుకూ దిగజారిపోతున్నది. సోమవారమైతే తొలిసారి 95 మార్కును దాటిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే త్వరలో 100 స్థాయికి పతనం కావచ్చన్న అంచనాలు ఇప్పుడు వినిపిస్తుండటం గమనార్హం. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు కొనసాగితే భారతీయ కరెన్సీ నష్టాలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**ఇదీ సంగతి..**

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్నది. ముఖ్యంగా అమెరికా-ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నాయని పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాన్ గురిపెడుతున్నది. యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఇరాక్ దేశాల్లోని చమురు ఉత్పాదక ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది. దీంతో ఆయా దేశాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తికి తీవ్రంగా ఆటంకం ఏర్పడుతున్నది. ఇది అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నది. పైగా హోర్ముజ్ జలసంధిపైనా ఇరాన్ ఆంక్షలుండటంతో ఆ మార్గం ద్వారా జరిగే సరుకు రవాణాకు బ్రేకులు పడుతున్నాయి. ఇక దేశీయ ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా గల్ఫ్ దేశాలదే. ఇదే ఇప్పుడు రూపాయి కష్టాలకు కారణమవుతున్నది. ప్రపంచ ముడి చమురు ఉత్పత్తిలో మిడిల్ ఈస్ట్ దేశాల వాటా 30 శాతంపైనే. దీంతో అక్కడ నెలకొన్న అశాంతి వల్ల డిమాండ్‌కు తగ్గ చమురు నిల్వలు గ్లోబల్ మార్కెట్‌లోకి రాలేకపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి. దీంతో భారతీయ దిగుమతిదారుల నుంచి డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి బలహీనపడుతున్నదని ఫారెక్స్ మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి.

**జేబులకు చిల్లులు**

డాలర్ ముందు రూపాయి మారకం విలువ బలహీనపడుతున్నకొద్దీ.. భారతీయుల జేబులకు చిల్లులే. ఇంటి బడ్జెట్ తలకిందులే. ప్రస్తుతం రూపీ విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిల్లో కదలాడుతున్నది. ఈ నేపథ్యంలో ఆర్థికపరంగా ప్రతి వ్యక్తిపై ఏ రకంగా ప్రభావం పడుతున్నదో ఒక్కసారి పరిశీలిస్తే..

**ద్రవ్యోల్బణం**

విదేశాల నుంచి దేశంలోకి దిగుమతయ్యే ప్రతి వస్తూత్పత్తి ధరనూ రూపాయి విలువ ప్రభావితం చేస్తుంది. రూపాయి విలువ పతనమైతే వంటనూనెలతోపాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి ఇంధనాలు, ప్రయాణ ఖర్చులు అన్నీ పెరుగుతాయి. దీంతో ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. చివరకు ఇది వ్యక్తుల ఆదాయాన్ని ప్రభావితం చేయగలదు. వినియోగం, కొనుగోలు సామర్థ్యాలు మందగించి.. దేశ ఆర్థిక వ్యవస్థల్నే పతనావస్థకు నెట్టగలవు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.